క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక

బీబీనగర్: మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలోని కాంగ్రెస్‌కు చెందిన యూత్ నాయకుడు నరేష్‌గౌడ్ ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధిని చూసే యువత పార్టీలోకి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాండు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని గంధమల్లలో యూత్ క్లబ్ సభ్యులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్తరాములు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు జినకల ఝెల్లశ్‌యాదవ్, తిరుపతి, శ్రీశైలం, బిక్షపతి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి



ధ్వంసం చేసిన చెట్లను పరిశీలిస్తున్న గౌడ సంఘం సభ్యులు

వలిగొండ : మండల కేంద్రంలోని 443 సర్వే నంబర్‌లో ప్రభుత్వం తరఫున నాటిన ఈత, ఖర్జూర చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొండూరు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఈత, ఖర్జూర వనాన్ని ఆదివారం పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈత, ఖర్జూర చెట్లను తొలగించడం దారుణమన్నారు.ఈత, ఖర్జూర చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అయోధ్య, లింగయ్య, పల్సర్ రాజు, బత్తిని సత్యనారాయణ, సైదులు, స్వామి కొండూరు సాయి, బత్తిని శెట్టయ్య, బత్తిని బాల్ శెట్టి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కూరెళ్ల ముత్తయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కూరెళ్ల పరమేష్ ఆదివారం క్వింటా బియ్యాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

మోత్కూరు : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 24న నిర్వహించనున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తెలంగాణవాదులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ, ఆర్థికసాయం

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం పలువురికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కడెం లతరాజేష్‌బాబు, మాజీ సర్పంచ్ సుర్వి వేణుగౌడ్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు, ఉప సర్పంచ్ కృష్ణవేణిగోపాల్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాం, అంజనేయులు, అఫ్రోజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తికి చెందిన మీసాల నర్సింహ శనివారం మృతిచెందాడు. డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.75వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్,ఎడవెల్లి సత్తమ్మ యాదగిరి, పాశం స్వామి, బుగ్గ వెంకటేశం, ఉక్కుర్తి స్వామీ, గరిసె రవి, కొకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్, బతిని సహదేవ్, మైసోల్ల యాదగిరి, ప్రవీణ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నగేష్ తల్లి ఇటీవల మృతి చెందింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నగేష్ తల్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు

యాదగిరిగుట్ట రూరల్: మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ తాగునీరందుతుందని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని చొల్లేరు గ్రామంలో మంచి నీళ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు ర్యాలీని నిర్వహించి, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద సంబరాలను జరుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి బీరయ్య, పంచాయతీ సెక్రటరీ వెంకటరమణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు : మండల వ్యాప్తంగా ఆదివారం మంచి నీళ్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మల్ల ఎట్టిమ్మ, పన్నాల బాయమ్మ, వడ్డెబోయిన శ్రీలత, మున్ని తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలవ్యాప్తంగా మంచి నీళ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ర్యాలీ..

గుండాల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మంచి నీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ట్యాంకుల వద్ద ముగ్గులు వేసి పచ్చ తోరణాలతో అలంకరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, ప్రజా ప్రతినిధులు చిందం వరలక్ష్మి, కుంచాల సుశీల, ఎండీ.ఖలీల్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, హెచ్ఎం మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, లింగయ్య, అంగన్‌వాడీ టీచర్ సునీత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని వెంకబావితండాలో మంచి నీళ్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాందురంగం, గ్రామ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఆదివారం ఊరూరా మంచి నీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. మిషన్ భగీరథపై గ్రామ సభలు ఏర్పాటు చేసి ర్యాలీలు నిర్వహించారు. దాచారంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సర్పంచ్ రజితారాజిరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మంచి నీళ్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నీటిని పొదుపుగా వాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కంచర్ల శ్రీవాస్‌రెడ్డి, శ్రవణ్, మమత, స్వరూప, ఎంపీపీ గోపగాని బాలమణి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంచినీళ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. జిబ్లక్‌పల్లి, ఇంద్రియాల నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, దొడ్డి అలివేలు, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి యాదవ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సురక్షిత జలాలే ఆరోగ్యానికి మేలు

రామన్నపేట : సురక్షిత జలాలే ఆరోగ్యానికి మేలు అని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్ అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా తెలంగాణ మంచినీళ్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రంచేసి పరిసరాలను మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించారు. భగీరథ నీటి ప్రాధాన్యతను తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహించారు. వాటర్‌మెన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఏతఊలు ప్రశాంత్ రెడ్డి, రమేష్ సర్పంచ్‌లు లక్ష్మీనర్సు, పిట్ట క్రిష్టారెడ్డి, మహేందర్‌రెడ్డి, ముత్యాల సుజాత, అంతటి పద్మ, అండాలు, ఎంపీటీసీ సతీష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పలు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ఆధ్వర్యంలో మంచి నీళ్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, నాయిని నర్సింహారెడ్డి, దయ్యాల రాజు, కోల సత్తయ్య, ఎంపీటీసీ యాస కవిత, ఏతఊ నాగసాయి పాల్గొన్నారు.

తుర్కపల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని దత్తాయపల్లి, ధర్మారం గ్రామంలో మంచినీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి తాగు నీరు అందుతున్న విధానం గురించి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ధర్మారం సర్పంచ్ మంగ్తనాయక్, ఉపసర్పంచ్ పోశయ్య, కార్యదర్శి కొండయ్య పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మోత్కూరు : దాచారంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



యాదగిరిగుట్ట రూరల్: మాట్లాడుతున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ



వలిగొండలో..



రామన్నపేట : కక్కిరేణిలో..



సంస్థాన్ నారాయణపురం: ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు



రాజాపేట: బొందుగుల గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, గ్రామస్తులు



ఆత్మకూరు(ఎం : ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది



తుర్కపల్లి : ధర్మారంలో..



గుండాల : ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

ధర్నా చౌక్ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

భువనగిరిటౌన్ : కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చౌక్ ఎత్తివేత నిర్ణయాన్ని విరమించుకోవాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న ధర్నా చౌక్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరసనలు, ధర్నాలు చేయడానికి కలెక్టరేట్ ముందు భాగంలో ధర్నా చౌక్ బోర్డును ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఆ బోర్డునే తొలగించి హరితహారం మొక్కలు నాటడం కోసం గుంతలు తీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ధర్నా చౌక్ ప్రాంతంలో హరితహారం మొక్కలు నాటడాన్ని అడ్డుకుంటామన్నారు. ధర్నా చౌక్ స్థలం లేకుండా చేస్తే కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదుట ప్రతిరోజు నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొల్లు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, రాచకొండ రాములమ్మ, మాయ కృష్ణ, ఎండీ పాషా, బోడ భాగ్య, సల్లూరి కుమారు, దొడ్డి బిక్షపతి, మెతుకు అంజయ్య, మేడబోయిన శ్రీనివాస్, పిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి

భువనగిరిటౌన్ : గ్రామ సభలు నిర్వహించి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు.ఆ దివారం మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ప్రజా సంఘాల పోరాట వేదిక వర్క్ షాప్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెడబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ ఇష్టానుసారంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బొల్లు యాదగిరి, జెల్లెల్ల పెంటయ్య, రాచకొండ రాములమ్మ, బోడ భాగ్య, ఎండి పాషా, సల్లూరి కుమార్, సిర్పంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, దొడ్డి భిక్షపతి, బోయ యాదయ్య, బొల్లెపల్లి కిషన్, మెడబోయిన శ్రీను, మామిడి స్వరూప పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 20న ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న కార్మిక సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం మాట్లాడుతూ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ బడేసాబ్, శ్యామకూర రాజయ్య, షేక్ జానిబాబు, ఆవుల ఏసుదాసు, వరగంటి రాజేందర్, చెరుకు లింగస్వామి, ఆరీఫ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆలేరురూరల్ : అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆదివారంఆ పార్టీ పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాస్‌రాజు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల కిందట భారీ వర్షాల కురిసి జిల్లాలో వర్షాల కారణంగా ప్రతి మండలంలో వందలాది ఎకరాల భూముల్లో పంటలు పూర్తిగా ధ్వంసమైన నేటికి రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. నష్ట పరిహారం కోసం రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని ప్రకటించిన ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి రుణమాఫీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అయిలి సత్తయ్య, సత్తయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులస్తులకు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి

రామన్నపేట : బీసీ కులాల వృత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయల రుణాలను షరతులు లేకుండా ఇవ్వాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి, రాష్ట్ర నాయకుడు ఆకవరపు మధుబాబు కోరారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన స్వర్ణకార సంఘం మండల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. చేతి వృత్తిదారులకు ప్రభుత్వం లక్ష రూపాయల రుణాలు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమని తెలిపారు. దరఖాస్తు గడువుతో పాటు వయోపరిమితిని పెంచాలని కోరారు. ఈ సమావేశంలో స్వర్ణకార సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మారోజు అనంతాచారి, చొల్లేటి చంద్రశేఖరాచారి, ఆకవరపు శ్రీనివాసాచారి, మారోజు రాఘవాచారి, కన్నెకంటి ప్రభాకరాచారి, పాండురంగాచారి, సుధాకరాచారి, నరేష్‌చారి, చంద్రమౌళిచారి, కనకాచారి, వెంకటాచారి, కృష్ణమాచారి, సంజయ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలాచారి

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ర్యాకల శ్రీశైలం

బొమ్మలరామారం : నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన కిష్టయ్య, లక్ష్మయ్య, పున్నమ్మ, ఎల్లయ్య, భూక్యా రమేష్ పాల్గొన్నారు.

కార్యదర్శుల రెగ్యులరైజ్ ప్రక్రియను పూర్తిచేయాలి

యాదగిరిగుట్ట రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ ప్రక్రియను పూర్తి చేయాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆదివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర నాయకులు మెండు సంతోష్ రెడ్డి, మట్టిపల్లి నరేష్, కొరటికంటి వెంటకరమణ గౌడ్, రామచంద్రు యాదవ్ పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

మోత్కూరు : పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే పాత్రికేయులపై చిన్నచూపు తగదన్నారు. రాష్ట్రంలో మీడియా ఉనికిని ప్రశ్నార్థకం చేసే విధంగా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని అన్నారు. మీడియా పట్ల, జర్నలిస్టుల పట్ల బహిరంగంగానే దాడులకు పాల్పడుతూ అణచి వేస్తున్నారని విమర్శించారు. వామపక్ష పార్టీలు జరిపే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రజాస్వామ్యవాదులు ఆయన వెంట సీపీఎం నాయకులు పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగపల్లి శ్రీనివాస్ మాదిగ జన్మదిన వేడుకలు

బొమ్మలరామారం : ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగపురం స్వామి, పులగల శ్రీరాములు, నల్ల యాదగిరి, సరగళ్ల మల్లేశం, పులిగల్ల శీను, బాలు, నర్సింహ, మహేందర్, బాబు, రాజు, ఇస్తారి, చంద్రయ్య,మల్లేష్, శంకర్, లక్ష్మయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు



రాజాపేట : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1988–89 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సత్తిరెడ్డి, తవుటం భిక్షపతి, ప్రభాకరశర్మ, పీఎసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, బిట్ల సంజీవరెడ్డి, డాక్టర్ ఆనంద రెడ్డి, వనం రాజు, పాలెం స్వామి, మన్నె మల్లేశ, కూరెళ్ల నర్సింహ చారి, దేశబోయిన శ్రీధర్, మల్లేశం, రమేష్, యాదిరెడ్డి, గంగదేవి శ్రీను, బుచ్చిరెడ్డి, శేఖర్, రమాదేవి, సునీత, మహేశ్వరి, నవనీత, స్వరూప, సుజాత, పద్మ, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో 1980–81 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వైద్యుల కృష్ణమూర్తి, దోసూరి రాంరెడ్డి, ముంతాజ్ ఆలీఖాన్, శికిలమెట్ల వెంకటేశం, రమేష్, జలెందర్‌రెడ్డి, రాంరెడ్డి, యాదిరెడ్డి, అచ్చిరెడ్డి, అరుణ, ఉషా, సబిత, భవాని, గోపాల్‌రెడ్డి, వెంకటేశం, మారయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008 – 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రవికుమార్, బిక్షపతి, లక్ష్మయ్య, ప్రభాకర్, వెంకటేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బొందుగుల ఉన్నత పాఠశాలకు చెందిన 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు కొందయ్య, రాములు, రాములు, ఉషారాణి, మల్లయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



వలిగొండ : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

ఆలేరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్లలో మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్‌హయాంలో నిరుపేదలకు లక్షల సంఖ్యలో ఇళ్లు నిర్మించి ఇవ్వగా బీఆర్‌ఎస్ సర్కార్ వందల ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ ఇప్పటి వరకు జిల్లాకు చుక్క నీరుకూడ ఇవ్వలేదన్నారు. గంధమల్ల రిజర్వాయర్‌లలో గంటెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. బీసీల్లో ఉన్న అన్ని కులాలకు లక్ష ఆర్థిక సాయం అందజేయాలని రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. బీఆర్‌ఎస్ సర్కార్ మోసాలను నిరసిస్తూ టీ ఈనెల 22న దశాబ్ది దగా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్‌రెడ్డి, దశరథ, శంకరయ్య, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని పారుపల్లిలో పట్వారి సోమయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 35వేల చెక్కును బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, నాయకులు కోరె భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు హరితోత్సవం

చౌటుప్పల్ : తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం హరితోత్సవం నిర్వహించనున్నట్లు ఫారెస్టు రేంజర్ దేవిలాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని తంగేడువనం పార్కులో హరితోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

పాల సంఘం చైర్మన్‌గా లక్ష్మీనర్సింహా రెడ్డి



పాల సంఘం చైర్మన్‌ను సన్మానిస్తున్న డైరెక్టర్లు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ పాల సంఘం చైర్మన్‌గా మూడోసారి రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో నూతన డైరెక్టర్లు బండ వెంకట్‌రెడ్డి, జటంగి మల్లేషులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో విజయ్‌రెడ్డి, సీతారాం రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.